క్లుప్తంగా

సుబ్రమణ్యస్వామికి ఆషాఢ పూజలు



ప్రత్యేక అలంకరణలో స్వామి, అమ్మవార్లు

సదుం: స్థానిక గార్గేయ నదీతీరాన వెలసిన శ్రీవల్లీ దేవసేన సమేత సుబ్రమణ్యస్వామి ఆలయంలో ఆషాఢ మంగళవారం సందర్భంగా ప్రత్యేక పూజలు నిర్వహించారు. అభిషేకం అనంతరం స్వామి, అమ్మవార్లను పట్టుపీతాంబరాలు, పరిమళభరిత పుష్పమాలికలతో సర్వాంగ సుందరంగా అలంకరించి పూజలు చేశారు. విశేష సంఖ్యలో భక్తులు విచ్చేసి స్వామి, అమ్మవార్లను దర్శించుకుని మొక్కులు చెల్లించారు. అర్చకులు తీర్థ ప్రసాదాలు అందజేశారు.

వైద్యాధికారికి సత్కారం



పెద్దపంజాణి: మండలంలోని రాయలపేట ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి నిరంజన్ కుమార్‌ను మంగళవారం సిబ్బంది సన్మానించారు. ఆయన పలమనేరు ప్రభుత్వ ఆస్పత్రికి బదిలీ అయిన సందర్భంగా ఆరోగ్య కేంద్రంలో వీడ్కోలు సమావేశం ఏర్పాటు చేసి, ఆయన సేవలను కొనియాడారు. వైఎస్సార్‌సీపీ జిల్లా కార్యదర్శి సుహేబ్, ఎంపీటీసీ సభ్యురాలు సరస్వతి, వైద్యాధికారి మౌనిక, నాయకులు ఇమామ్ వలి, జాఫర్ తదితరులు పాల్గొన్నారు.

వైద్య సిబ్బందికి సన్మానం



సోమల: మండల కేంద్రంలోని ప్రభుత్వాస్పత్రిలో పనిచేస్తూ బదిలీపై అన్నమయ్య జిల్లాకు వెళ్తున్న సూపర్‌వైజర్లు చిన్నప్ప, రహీమాను ప్రజాప్రతినిధులు, సిబ్బంది మంగళవారం సన్మానించారు. వైఎస్సార్‌సీపీ జిల్లా ప్రధాన కార్యదర్శి శీలం భాస్కర్ మాట్లాడుతూ కరోనా సమయంలో వీరు చేసిన సేవలను కొనియాడారు. వైద్యాధికారులు జయసింహా, శివప్రతాప్, విజయలక్ష్మి, సీహెచ్‌ఓ అమరనాథ్, పీహెచ్‌ఎన్ ఇంద్రావతి, ఏఎన్‌ఎంలు గీత, మధనిక, ఎంఎల్‌హెచ్‌పీ రేణుక, క్లస్టర్ పరిధిలోని ఆశావర్కర్లు పాల్గొన్నారు.

సర్వీస్ సెంటర్‌పై పోలీసులకు ఫిర్యాదు

పలమనేరు: తన స్కూటీని సర్వీసు చేస్తామని చెప్పి వాహనాన్ని పాడు చేశారని, దీనిపై తనకు న్యాయం చేయాలంటూ గంగవరం మండలం పెదినేపల్లెకు చెందిన పంచాయతీ సెక్రటరీ బాలాజీ మంగళవారం పోలీసులకు ఫిర్యాదు చేశారు. పట్టణంలోని సప్తగిరి ఆటో మొబైల్స్ షోరూం నిర్వాహకులు తనకు ఫోన్ చేసి స్కూటీని సర్వీసు చేయాలని తెలుపడంతో, తాను ఈనెల 21న షోరూం వారికి అప్పగించానని తెలిపారు. వారు మూడు రోజుల తర్వాత రెడీ చేశామని తన వద్ద రూ.7,147 వసూలు చేశారన్నారు. అయితే స్కూటీ మళ్లీ రిపేరుకు రావడంతో షోరూంకు వెళ్లి చెప్పగా, వారు దురుసుగా ప్రవర్తించారని, ఏమాత్రం రిపేర్లు చేయకనే మోసం చేశారంటూ ఫిర్యాదులో పేర్కొన్నారు. దీంతోపాటు బాధితుడు వినియోగదారుల ఫోరంలో సైతం ఫిర్యాదు చేశారు.

ఇసుక ట్రాక్టర్ సీజ్

పలమనేరు: మండలంలోని కూర్మాయి నుంచి అక్రమంగా ఇసుకను తరలిస్తున్న ట్రాక్టర్‌ను సీజ్ చేసి, నిందితుడు బాలాజీపై కేసు నమోదు చేసినట్లు ఎస్‌ఐ సుబ్బారెడ్డి మంగళవారం తెలిపారు. వాహనాల తనిఖీల్లో భాగంగా స్థానిక గుడియాత్తం రోడ్డులో ఎలాంటి అనుమతి లేకుండా ఇసుకను తరలిస్తుండడంతో ట్రాక్టర్‌ను సీజ్ చేసినట్టు పేర్కొన్నారు.

నేడు కలకటవారిపల్లెలో జగనన్న సురక్ష

సదుం: మండలంలోని కలకటవారిపల్లె సచివాలయంలో బుధవారం జగనన్న సురక్ష క్యాంప్ నిర్వహిస్తున్నట్టు జేసీఎస్ మండల కన్వీనర్ ప్రకాష్‌రెడ్డి తెలిపారు. శిబిరానికి జెడ్పీటీసీ సభ్యుడు సోమశేఖర్‌రెడ్డి, ఎంపీపీ ఎల్లప్ప, వివిధ శాఖల అధికారులు హాజరవుతారని చెప్పారు. దరఖాస్తుదారులకు ఉచితంగా సర్టిఫికెట్లు అందించడం, సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకుంటారని పేర్కొన్నారు. గ్రామస్తులు సద్వినియోగం చేసుకోవాలన్నారు.

చౌడేపల్లె సచివాలయం–వన్‌లో..

చౌడేపల్లె: చౌడేపల్లె సచివాలయం–వన్ వద్ద బుధవారం జగనన్న సురక్ష కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు ఎంపీపీ రామమూర్తి తెలిపారు. ప్రజలు సమస్యలను తెలియ జేయడంతో పాటు, 11 రకాల ధ్రువీకరణ పత్రాలను ఉచితంగా పొందవచ్చని పేర్కొన్నారు. వివిధ శాఖల అధికారులు హాజరవుతారని చెప్పారు. ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు.

ఖరీఫ్‌కు రైతన్నల సన్నద్ధం

పలమనేరు నియోజకవర్గంలో నైరుతి రుతుపవనాల రాకతో తొలకరి వర్షాలు కురుస్తుండడంతో రైతన్నలు ఖరీఫ్ సాగుకు సన్నద్ధమవుతున్నారు. ప్రధానంగా వర్షాధారిత పంటగా వేరుశనగనే రైతులు సాగు చేస్తారు. దుక్కులు దున్నుకున్న రైతులు విత్తనాలను వేస్తున్నారు. నీటి వసతి ఉన్న రైతులు వరి సాగు కోసం నాలుగు నెలలకే కోతకొచ్చే రకాలను నారుపోసే పనుల్లో ఉన్నారు. ఈ ఖరీఫ్ వ్యవసాయ డివిజన్ పరిధిలో 17 వేల హెక్టార్లలో వేరుశనగ, 1,100 హెక్టార్లలో వరి సాగు కావచ్చని వ్యవసాయశాఖ అంచనా

– పలమనేరు

- తొలకరి వర్షాలతో రైతన్నల పొలంబాట
- మొదలైన వేరుశనగ విత్తే పనులు
- భారీగా పెరగనున్న సాగు విస్తీర్ణం
- ఖరీఫ్ వరినాట్లకు నారుమడులు సిద్ధం
- కూలీలకు చేతినిండా పనులు



బైరెడ్డిపల్లె వద్ద వేరుశనగ విత్తనాలేస్తున్న రైతులు



సిద్ధంగా ఉన్న వరిమడులు

పలమనేరు వ్యవసాయ డివిజన్‌లో ఖరీఫ్ సాగు పనుల హడావిడి కనిపిస్తోంది. తొలకరి వర్షాలతో సేద్యం పనులు ఊపందుకున్నాయి. వ్యవసాయ కూలీలకు ఈదఫా చేతినిండా పని దొరికినట్టే. డివిజన్ పరిధిలో ఏటా సరాసరి వేరుశనగ సాగు లక్ష్యం 16 వేల హెక్టార్లుకాగా, ఈ ఖరీఫ్‌లో 17 వేల హెక్టార్లలో సాగు కావచ్చని వ్యవసాయశాఖ అంచనా. ఇప్పటికే రైతులు విత్తనాలను పొలంలో వేసేందుకు సిద్ధం చేసుకున్నారు. దుక్కిదున్నుకున్న రైతులు తొలివిడతగా విత్తనాలేస్తున్నారు. మరో వారం రోజుల్లో మిగిలిన రైతులు విత్తనాలు వేయనున్నారు.

నారుమడులు సిద్ధం

వరి సాగుకు రైతులు నారు మళ్లను సిద్ధం చేసుకుంటున్నారు. ఈ ప్రాంతంలో సరాసరి వరి విస్తీర్ణం 1658 హెక్టార్లు వుండగా ఈ సీజన్‌లో సుమారు 1100 హెక్టార్ల దాకా వరి సాగయ్యే అవకాశముందని వ్యవసాయశాఖ అంచనా వేస్తోంది. ఆ మేరకు తక్కువ రోజుల వరి విత్తనాలను రైతులు నారు పోస్తున్నారు. భూగర్భ జలాలు పెరగడంతో బోర్లలో నీరు బాగా వస్తోంది. దీంతో బాటు వర్షాలు మడులకు అనుకూలంగా ఉంది. ఫలితంగా రైతులు వరి నాటేందుకు ఆసక్తిని చూపుతున్నారు.

కూలీలకు చేతినిండా పనులు

పల్లెల్లో వ్యవసాయపనులు ఊపందుకోవడంతో కూలీలకు చేతినిండా పనులు దొరకనున్నాయి. జూలై రెండోవారం వరకు వేరుశనగ విత్తనాలేయడం, ఆపై వరిమడులు నాటడం, తర్వాత కలుపు పనులు ఇలా వరుసగా కూలి పనులకు ఇబ్బంది ఉండదు. దీంతో కూలీల్లోనూ ఆనందం నెలకొంది.

తెగుళ్ల నివారణకు ముందే చర్యలు



ఇప్పటికే నారు మడులు సిద్ధం చేసుకున్న రైతులు తెగుళ్ల నివారణకు ముందే చర్యలు చేపట్టాలి. నారు మడుల్లో కార్బోఫిరాన్ గుళికలను ఎకరానికి కేజీ వేసినట్లయితే 40 రోజుల వరకూ ఎటువంటి చీడపీడలూ సోకవు. దీన్ని రైతులు తప్పకుండా పాటించాలి. శ్రీవరి సాగుపై రైతులకు అవగాహన కల్పిస్తూనే ఉన్నాం. శ్రీవరి విధానంతో నాట్లు వేస్తే అధిక దిగుబడి సాధ్యం.

– సంధ్య, ఏఓ, పలమనేరు

అన్నీ అనుకూలమే..



ఓవైపు వేరుశనగ విత్తనాలు వేసేందుకు పరిస్థితి అనుకూలంగా ఉంది. వరి నార్లు పోసి నాట్లకు సిద్ధంగా ఉన్నాం. మూడేళ్లుగా వానలు బాగా కురుస్తున్నాయి. ఉద్యోగాలను వదులుకుని సేద్యంపై మక్కువతో పల్లెలకు వచ్చిన నాలాంటి వారు కూడా పొలంబాట పట్టారు. ముఖ్యంగా వ్యవసాయ బోర్లలో నీళ్లు సంవృద్ధిగా ఉన్నాయి. రైతులు ప్రకృతి వ్యవసాయంపై దృష్టిని సారించాలి.

– చందూల్ రెడ్డి, రైతు, కూర్మాయి

అల్లూరి సేవలు మరువలేనివి



పుంగనూరు: నివాళులర్పిస్తున్న క్షత్రియ సంఘం నేతలు

పుంగనూరు: బ్రిటిష్ దొరలను ఎదురించి ప్రాణాలు వదిలిన మన్యం వీరుడు అల్లూరి సీతారామరాజు సేవలు మరువలేనివని క్షత్రియ సంఘ అధ్యక్షుడు భక్తవత్సలరాజు కొనియాడారు. మంగళవారం పట్టణంలోని గోకుల్ సర్కిల్‌లో అల్లూరి సీతారామరాజు 125వ జయంతిని ఘనంగా నిర్వహించారు. ఆయన చిత్రపటానికి పూలమాల నివాళులర్పించారు. భక్తవత్సలం మాట్లాడుతూ తెల్లదొరలను ఎదురించేందుకు అల్లూరి సీతారామరాజు వీరోచితంగా పోరాడారని తెలిపారు. ఈ సందర్భంగా అన్నదానం చేశారు. క్షత్రియ సంఘం నాయకులు లక్ష్మణ్‌రాజు, నవీన్‌కుమార్‌రాజు, సతీష్‌కుమార్‌రాజు, చంద్రశేఖర్‌రాజు, జ్యోతిరాజు, ఈశ్వర్‌రాజు, రామచంద్రరాజు, వెంకటేష్‌రాజు, నారాయణ రాజు, జయకుమార్‌రాజు, మురళి, సురేంద్రరాజు తదితరులు పాల్గొన్నారు.

సోమల: మండల కేంద్రంలోని ఎస్‌కేవీఎన్ ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఎన్‌ఎస్‌ఎస్ ఆధ్వర్యంలో మన్యం వీరుడు అల్లూరి సీతారామరాజు 126వ జయంతిని మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఇన్చార్జి ప్రిన్సిపల్ జయరాం మాట్లాడుతూ దేశ స్వాతంత్ర ఉద్యమంలో విప్లవాన్ని, తెలుగు ప్రజల గుండెల్లో చెరగని ముద్ర వేసిన ఆయన తన జీవితాన్ని త్యాగం చేశారని తెలిపారు. అధ్యాపకులు రవీంద్ర, బట్టు శివయ్య, గౌతం, రవీంద్రారెడ్డి, సుధ పాల్గొన్నారు.



సోమల: మాట్లాడుతున్న జయరాం

కుప్పం: మున్సిపల్ పరిధిలోని సామగుట్టపల్లె ప్రాథమిక పాఠశాలలో అల్లూరి సీతారామరాజు జయంతిని మంగళవారం నిర్వహించారు. సీతారామరాజు చిత్ర పటానికి నివాళులర్పించారు. అల్లూరి ప్రజా చైతన్య పోరాటాన్ని విద్యార్థులకు ఉపాధ్యాయులు వివరించారు.

రైతుల మోములో క్షీరానందం



పలమనేరు: జరావారిపల్లె నుంచి సభకు వెళుతున్న జనం



పలమనేరు నుంచి చిత్తూరుకు వెళుతున్న మహిళలు

పలమనేరు: అమూల్ డెయిరీ ద్వారా మేలు జరుగనుండడంతో ఈ ప్రాంత పాడి రైతులు, మహిళల్లో ఆనందం వ్యక్తం అయ్యింది. జిల్లా కేంద్రమైన చిత్తూరులో మంగళవారం జరిగిన ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి బహిరంగ సభకు పలమనేరు నియోజకవర్గం నుంచి 120 వాహనాల్లో వైఎస్సార్ సీపీ శ్రేణులు, ప్రజలు స్వచ్ఛందంగా తరలివెళ్లారు. డెయిరీ ద్వారా పాడిరైతులకు మేలు జరుగనుండడంతో భారీ ఎత్తున మహిళలు ఈ కార్యక్రమానికి బయలుదేరి వెళ్లారు. నియోజకవర్గంలో 50శాతం కుటుంబాలు పాడిపరిశ్రమను నమ్ముకొని జీవిస్తున్నారు. ఈ నేపథ్యంలో పాడి రై తులు ఆనందం వ్యక్తం చేస్తూ, ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికి కృతజ్ఞతలు తెలియజేశారు.

ఆదర్శనీయులకు ఘన నివాళులు



వివేకానందకు జోహార్లు అర్పిస్తున్న విద్యార్థులు

పుంగనూరు: భారతదేశ శ్రేయస్సు కోసం కృషి చేసిన ఆదర్శ మహనీయులకు మండలంలోని గూడూరుపల్లె జెడ్పీ హైస్కూల్‌లో మంగళవారం ఘన నివాళులర్పించారు. పాఠశాలలో స్వామి వివేకానంద వర్ధంతి, మన్యంవీరుడు అల్లూరి సీతారామరాజు జయంతి, జాతీయ జెండా రూపకర్త పింగళి వెంకయ్య వర్ధంతి, మాజీ ప్రధాని గుల్జారీలాల్‌నంద జయంతిని నిర్వహించారు. హెచ్‌ఎం మహేష్‌నారాయణ ఆధ్వర్యంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు కలసి వివేకానంద, అల్లూరి సీతారామరాజు చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. అలాగే దేశ శ్రేయస్సు కోసం కృషి చేసి గతించిన ప్రముఖులను స్మరించి వారి సేవలను కొనియాడారు. ఉపాధ్యాయులు రాజేష్, చంద్రశేఖర్‌రెడ్డి, కల్పన, నరసింహులు, జయ, రఘు, నారాయణ, మునిరాజ, భాగ్యలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

నేడు అర్జున తపస్మాన్

సదుం: మండలంలోని భట్టువారిపల్లె భారతం మిట్టవద్ద పెద్దిరెడ్డి భాస్కర్‌రెడ్డి ట్రస్ట్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న మహాభారత యజ్ఞంలో భాగంగా బుధవారం అర్జున తపస్మాన్ కార్యక్రమం నిర్వహిస్తున్నట్టు నిర్వాహకులు తెలిపారు. కార్యక్రమానికి పెద్ద సంఖ్యలో భక్తులు హాజరై విజయవంతం చేయాలని కోరారు.

17 వరకు ఉచిత వైద్య శిబిరం

గుడుపల్లె: పీఈఎస్ ఆస్పత్రిలో బుధవారం నుంచి ఈనెల 17వ తేదీ వరకు ఉచిత వైద్య శిబిరం నిర్వహించనున్నట్లు ఆస్పత్రి సూపరింటెండెంట్ చెన్న బసవపాటిల్ తెలిపారు. జనరల్ సర్జరీ, స్త్రీ గర్భకోశ వ్యాధి, విరిగిన ఎముకలు, కీళ్ల నొప్పులకు చికిత్సలతోపాటు స్కానింగ్, ఎక్స్‌రే, ఆపరేషన్ బెడ్ చార్జీలు ఉచితమని పేర్కొన్నారు. మందుల కొనుగోలులో 10 శాతం రాయితీ ఇస్తామన్నారు. వైఎస్ఆర్ ఆరోగ్యశ్రీ పథకం వర్తించే వారికి పూర్తి ఉచితంగా శస్త్ర చికిత్సలు చేస్తామని తెలిపారు.

గో సంరక్షణ ట్రస్ట్‌కు రూ.లక్ష విరాళం



కాణిపాకం(యాదమరి): కాణిపాకం శ్రీవరసిద్ధి వినాయక స్వామి దేవస్థానం గో సంరక్షణ ట్రస్ట్‌కు మంగళవారం రూ.లక్ష విరాళంగా అందింది. వైఎస్సార్ కడప జిల్లా పోరుమామిళ్లకు చెందిన మంజువాణి కుటుంబ సభ్యులతో ఆలయ దర్శనానికి విచ్చేసి విరాళాన్ని అధికారులకు అందించారు.

మల్లప్పకొండ బండలపై అన్నదానం



బండలపై అన్నం తింటున్న భక్తులు

గుడుపల్లె: మండలంలోని బెగ్గిలిపల్లె గ్రామ సమీపంలోని మల్లప్పకొండపై వెలసిన శ్రీమల్లేశ్వర స్వా మి ఆలయం వద్ద మంగళవారం అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. బెగ్గిలిపల్లె, బండ కొత్తూరు, గోకర్లపల్లె గ్రామాల భక్తు లు మల్లేశ్వర స్వామికి ఆలయానికి విచ్చేసి ప్రత్యేక అభిషేక పూజలు చేశారు. అనంతరం ఉత్సవమూర్తులను పల్లకిలో కొలువుదీర్చి ప్రాకారోత్సవం నిర్వహించారు. బండలపై అన్నం, చక్కెర పొంగళ్లను వండి స్వామివారికి నివేదించారు. వాటిని ప్రసాదంగా భక్తులు ఆకులు లేకుండా బండలపైనే ఉంచుకుని భుజించారు. సంప్రదాయాలకు అనుగుణంగా బండపై తినడం ఆనవాయితీగా వస్తోందని భక్తులు తెలిపారు.

జగనన్న సురక్షతో సమస్యలకు చెక్

పలమనేరు: ప్రజల సమస్యలను ఎప్పటికప్పుడు పరిష్కరించేందుకు ప్రభుత్వం నిర్వహిస్తున్న చక్కటి కార్యక్రమం జగనన్న సురక్ష అని పలమనేరు మున్సిపల్ చైర్‌పర్సన్ పవిత్ర పేర్కొన్నారు. మంగళవారం మున్సిపల్ పరిధిలోని గంటావూరు సచివాలయ పరిధిలో 160పైగా సమస్యలు రాగా, 151 సమస్యలను అధికారులు పరిష్కరించారు. ఇందుకు సంబంధించిన సర్టిఫికెట్లను ఆమె అర్జీదారులకు అందజేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ జగనన్న సురక్ష ద్వారా సర్టిఫికెట్‌లను గంటల వ్యవధిలో పొందుతున్న దరఖాస్తుదారులు సంతోషాన్ని వ్యక్తం చేస్తున్నారని తెలిపారు. పలమనేరు రూరల్ మండలం జరావారిపల్లెలో జరిగిన కార్యక్రమంలో అధికారులు సర్టిఫికెట్లు పంపిణీ చేశారు. సర్పంచ్ వనితకళ గోవిందు, మున్సిపల్ కమిషనర్ కిరణ్‌కుమార్, వైఎస్సార్‌సీపీ రాష్ట్ర కార్యదర్శి మురళీకృష్ణ, కౌన్సిలర్ షర్మిలా మున్నా, అధికారులు పాల్గొన్నారు.

పుంగనూరు: గ్రామీణ ప్రాంతాల్లో పెండింగ్‌లో ఉన్న సమస్యలను కూడ గుర్తించి, పరిష్కరించడమే జగనన్న సురక్ష కార్యక్రమం ఉద్దేశమని ఎంపీపీ అక్కిసాని భాస్కర్‌రెడ్డి తెలిపారు. మంగళవారం ఆయన బండ్లపల్లెలో జగనన్న సురక్ష కార్యక్రమంలో పాల్గొన్నారు. ప్రజల నుంచి వచ్చిన వినతి పత్రాలను స్వీకరించారు. సచివాలయాల ద్వారా అప్పటికప్పుడు ధ్రువపత్రాలను పంపిణీ చేశారు. భాస్కర్‌రెడ్డి మాట్లాడుతూ మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి సొంత నియోజకవర్గమైన పుంగనూరులో జగనన్న సురక్ష కార్యక్రమాన్ని ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్నామన్నారు. సమస్యలను సురక్ష కార్యక్రమంలో పరిష్కరించడమే లక్ష్యంగా అధికారులు, ప్రజాప్రతినిధులు సమష్టిగా కృషి చేయాలని కోరారు. సర్పంచ్ సునీత, ఏఎంసీ మాజీ చైర్మన్ నాగరాజారెడ్డి, వైఎస్సార్‌సీపీ నాయకులు గురివిరెడ్డి, రాజశేఖర్‌రెడ్డి, ప్రశాంత్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



పులిచెర్ల : కావేటిగారిపల్లెలో సర్టిఫికెట్ల పంపిణీ



పలమనేరు : గంటావూరులో సర్టిఫికెట్లను అందజేస్తున్న మున్సిపల్ చైర్‌పర్సన్ పవిత్ర

335 సర్టిఫికెట్ల పంపిణీ

సదుం: జగనన్న సురక్ష కార్యక్రమాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని జెడ్పీటీసీ సభ్యుడు సోమశేఖర్‌రెడ్డి, ఎంపీపీ ఎల్లప్ప తెలిపారు. స్థానిక సచివాలయం–1లో జగనన్న సురక్ష శిబిరం మంగళవారం నిర్వహించారు. దరఖాస్తుదారులకు 335 సర్టిఫికెట్లు పంపిణీ చేశారు. స్పెషల్ ఆఫీసర్ వెంకటరమణ, సర్పంచ్ ఉషారాణి, ఆర్‌ఐ ప్రసాద్, ఎంఎల్ ఓబావాజీ, షబ్బీర్, రమణ, వలంటీర్లు పాల్గొన్నారు.

అర్హుల చెంతకే సంక్షేమ పథకాలు

సోమల: అర్హుల చెంతకే సంక్షేమ పథకాలను అందిస్తున్న ఘనత ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డికే దక్కుతుందని వైఎస్సార్‌సీపీ జిల్లా ప్రధాన కార్యదర్శి శీలం భాస్కర్ అన్నారు. మండలంలోని 81 చిన్న ఉప్పరపల్లె సచివాలయ పరిధిలో జగనన్న సురక్ష పథకం కింద శనివారం సర్టిఫికెట్లను అందజేశారు. ఆయన మాట్లాడుతూ ఈ కార్యక్రమంలో ప్రజలకు 11 రకాల సేవలు అందిస్తున్నట్లు పేర్కొన్నారు. డీటీ ప్రకాష్ బాబు మాట్లాడుతూ 444 సర్టిఫికెట్లు జారీ చేసినట్లు వెల్లడించారు. సర్పంచ్ శీలం సిద్దులమ్మ, ఎంపీటీసీ సభ్యురాలు సరస్వతి తదితరులు పాల్గొన్నారు.

రామకుప్పంలో 277 ధ్రువపత్రాలు

రామకుప్పం: మండల కేంద్రంలోని సచివాలయం –2 పరిధిలో మంగళవారం నిర్వహించిన జగనన్న సురక్షలో 11 రకాల సేవలకు సంబంధించి ధ్రువపత్రాలను పంపిణీ చేసినట్లు అధికారులు తెలిపారు. మండలస్థాయి అధికారులు, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

శాంతిపురం మండలంలో..

శాంతిపురం: జగనన్న సురక్షలో భాగంగా మంగళవారం ఎంకేపురం, కొలమడుగు సచివాలయాల్లో జరిగిన క్యాంపుల్లో 360 మంది ఉచితంగా వివిధ సేవలు, ధ్రువపత్రాలను అందుకున్నారు. ఎంకేపురంలో తహసీల్దార్ నరసింహులు ఆధ్వర్యంలో, కొలమడుగులో ఎంపీడీఓ హేమమాలిని ఆధ్వర్యంలో శిబిరాలు జరిగాయి. స్థానిక సర్పంచులు గజ్జెల మోహన్, మంజునాథ్, ఎంపీటీసీ సభ్యులు లోకనాథరెడ్డి, దేవేంద్రప్ప పాల్గొన్నారు.

పులిచెర్ల మండలంలో..

పులిచెర్ల(కల్లూరు): మండలంలోని మంగళంపేట, కావేటి గారిపల్లె సచివాలయాల పరిధిలో మంగళవారం జగనన్న సురక్ష కార్యక్రమం నిర్వహించారు. 326 మందికి కుల, ఆదాయ సర్టిఫికెట్లు, 76 మందికి ఆధార్‌కు మొబైల్ లింకేజీ అక్కడికక్కడే ఇచ్చారు. జెడ్పీటీసీ సభ్యుడు మురళీధర్, తహసీల్దార్ శేషగిరిరావు, ఎంపీడీఓ సుగుణమ్మ, ఎంపీపీ సురేంద్రనాథరెడ్డి, సచివాలయ కన్వీనర్ ముర్వత్‌బాషా పాల్గొన్నారు.



పుంగనూరు: బండ్లపల్లెలో ధ్రువపత్రాలు పంపిణీ చేస్తున్న ఎంపీపీ భాస్కర్‌రెడ్డి



సదుం: సర్టిఫికెట్లు పంపిణీ చేస్తున్న నేతలు

చౌడేపల్లె మండలంలో..

చౌడేపల్లె: చారాల సచివాలయం పరిధిలో మంగళవారం ఎంపీడీఓ సుధాకర్ ఆధ్వర్యంలో జగనన్న సురక్ష క్యాంప్ నిర్వహించారు. దరఖాస్తుదారులకు ధ్రువపత్రాలను అందజేశారు. కార్యక్రమంలో పీఆర్ డీఈ ప్రసాద్, సర్పంచులు విజయకుమారి, ఓబుల్‌రెడ్డి, మాజీ సర్పంచ్ రాధాకృష్ణారెడ్డి, అధికారులు పాల్గొన్నారు.



సోమల: 81 చిన్న ఉప్పరపల్లెలో సర్టిఫికెట్ల అందజేత



రామకుప్పంలో..



శాంతిపురం : కొలమడుగులో..



పలమనేరు: జరావారిపల్లెలో..



చౌడేపల్లె: చారాలలో ధ్రువీకరణ పత్రాల అందజేత